ఆరు నెలలుగా జీతాలు లేవు

ఆదుకోండి మహాప్రభో.. ఎమ్మెల్యేకి పారిశుద్ధ్య కార్మికుల మొర

విశాలాంధ్ర-మదనపల్లి : తాము ఎంతో కాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ జీవనం సాగిస్తు న్నాం. గత జనవరి నుంచి ఇప్పటివరకు ఆరు నెలలుగా జీతాలు లేక అల్లాడిపో తున్నాం. కుటుంబాల్ని పోషించుకోలేక నా నా అవస్థలు పడుతున్నాం. మీరైనా మాకు జీతాలు ఇప్పిం చి ఆదుకోండి మహా ప్రభో అంటూ మదన పల్లె ప్రభుత్వ సర్వజన బోధ న ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మి కులు ఎమ్మెల్యే షాజహాన్ బాషకు

-2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 7, జూన్ 2024 | 8 పేజీలు

భారీ వాణిజ్య సముదాయం !

అనుమతులు లేకుండానే నిర్మాణం- నోటీసులతో సరి

చోద్యం చూస్తున్న అధికారులు

ఇల్లరికం అల్లుడిలా నిర్వాకం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డులో ఓ భారీ వాణిజ్య సముదాయం కట్టడాలు అంచలంచెలుగా విస్తరిస్తున్నప్పటికీ సంబంధిత పురపాలిక యంత్రాం గం చోద్యం చూస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. సదరు కట్టడాల యజమాని పురపాలిక పట్టణ ప్రణాళికా విభాగం నుండి ఎలాంటి అనుమ తులు లేకుండానే సదరు నిర్మాణం పనులు బహిరం గంగా విస్తరిస్తున్నప్పటికీ సంబంధిత విభాగం అధికారులు నోటీసులు జారీ చేశామంటూ చెప్పడం ఏ మేరకు సబబో పట్టణ అభివృద్ధి కాముకులు ఆలో చించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పురపాలికలో ఎలాంటి నిర్మాణాలకైనా తొలుత ప్లాన్ అండ్ అప్రూవల్ పొందాల్సి ఉంటుంది. అయితే ప్రధాన రహదారి పక్కనే ఇంతటి కట్టడాలు గత రెండేళ్లుగా నిరాటంకంగా కొనసాగుతున్నప్పటికీ ఒక నోటీసుతో చేతులు దులుపుకోవడం పురపాలిక యంత్రాంగానికే చెల్లింది. ఈ కట్టడాల నిర్మాత ఎలాంటి అనుమతులు లేకుండా మరికొన్ని వ్యాపారాలు కూడా చేస్తూ ఆర్థికంగా ఉన్నత స్థితికి వెళ్లినట్లు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇతడి వ్యాపారాలకు ఎలాం టి బిల్లులు, రశీదులు ఉండవు. ఫలితంగా ప్రభుత్వానికి దక్కాల్సిన జీఎస్టీ కూడా అందకుండా పోతోంది. దర్జాగా సదరు వ్యాపారి ఇల్లరికం అల్లుడి వలె వ్యవహరిస్తున్న తీరు కూడా పలువురిని ఆశ్చర్యపరుస్తోంది. వైకాపా చోటా కార్యకర్తగా చలామణి అవుతున్న సదరు వ్యక్తి కొనసాగిస్తున్న వ్యాపార లావాదేవీలపై సంబంధిత శాఖల ఉన్నతాధి కారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అనుమతులు లేని వ్యాపారాలపై కొరడా ఝుళిపించేందుకు ఉపక్రమించనున్నట్లు సమాచారం. పట్టణానికి చెం దిన పలువురు ప్రొద్దుటూరులోని ఆదాయ పన్నుల శాఖ అధికారుల దృష్టికి ఇతడి వ్యాపారాల వ్యవహా రాలకు సంబంధించిన బిల్లులు, రశీదులు, జీఎస్టీ ఎగవేత విషయాలను తీసుకెళ్లేందుకు సిద్ధపడు తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. పురపాలిక పరిధిలో అనేక చోట్ల కొనసాగుతున్న అక్రమ నిర్మా ణాలపై పురపాలిక అధికారులు దృష్టి సారించడం ద్వారా మున్సిపల్ ఆదాయానికి మార్గం సుగుమం చేయాలని పలువురు సూచిస్తున్నారు.

పనులు నిలిపివేస్తాం - కమీషనర్:

ప్రొద్దుటూరు రోడ్డులో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భారీ వాణిజ్య సముదాయం పనులు వెంటనే నిలిపివేయాలని మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బందిని ఆదేశించారు. విస్తరణ పనులను వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డిని కలిసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర- సిద్ధవటం : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి (వాసు)ను సిద్దవటం మండలం టిడిపి నాయకులు కలిశారు కడపలోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వ కంగా కలిసి సాలువ పుష్పగుచ్ఛాలతో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సిద్దవటం టిడిపి నేతలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి సాధించిన విజయాలపై హర్షం వ్యక్తం చేశారు ప్రజలు ఎన్డీఏ కూటమిని బ్రహ్మరథం పట్టారని చంద్రబాబు నాయుడు సారథంలో మరోసారి కడప జిల్లా అభివృద్ధి బాటలో నడుస్తుంది అన్నారు అలాగే టిడిపి విజయానికి విశేష కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, రాజంపేట నియో జకవర్గం యువ నాయకులు దారపునేని రాజేష్ నాయు డు (రాజా) ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచి ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, శివుని పల్లె గాలి సుబ్బయ్య యాదవ్, కడపయపల్లె పాలకొండయ్య యాదవ్,అయ్యప్ప నాయుడు,నాగభూషణం నాయుడు, ఈశ్వరయ్య నాయుడు, రాము, లక్ష్మీ నరసయ్య, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

వైవీయూకు 52 పరిశోధన ప్రాజెక్టులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయానికి ప్రతిష్ఠాత్మకంగా యాభై రెండు పరిశోధన ప్రాజెక్టులు మంజూరయ్యాయి. రాష్ట్రీయ ఉచ్చరతా శిక్షా అభియాన్ -2 కింద కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 3.49 కోట్ల నిధులను విడుదల చేయనుంది. తొలివిడతగా రూ 1.53 కోట్లు విడుదల చేసింది. ఒకేసారి 52 ప్రాజెక్టులు పొందిన విశ్వవిద్యాలయంగా వై వి యూ కి కీర్తి దక్కనుంది. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఫెలోషిప్పు ఇవ్వడానికి పరిశోధన అవసరాల వినియోగం కోసం ఆధునిక పరికరాలు కొనుగోలు, నాణ్యమైన పరిశోధనలు చేసేందుకు దోహదపడనుంది. వై వి యు లో 52 మంది ఆచార్యులు సహాచార్యులు పరిశోధన ప్రాజెక్టులను చేపట్టనున్నారు. రూసా - 1ద్వారా విడుదలైన రూ. 20 కోట్ల నిధులను ప్రభావవంతంగా వినియోగించడంతోపాటు, ఆధునిక పరిశోధనలకు బీజం వేయడం వలన రూసా-2 నిధులు విడుదలకు సుగమం ఏర్పడింది. పీఎం ఉష (రూసా) కింద దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన 78 సంస్థలను చేసి ఒక్కో సంస్థకు రూ. 20 కోట్ల నిధులను ప్రభుత్వము విడుదల చేసింది. అందులో యోగి వేమన విశ్వవిద్యాలయం కూడా ఉండడం గమనార్హం. ఈ నిధులతో 10 కోట్లు హెచ్చించి నూతన అకాడమిక్ భవన నిర్మాణం, మరో ఆరు కోట్లతో నూతన పరిశోధన పరికరాల కొనుగోలు చేపట్టనున్నారు. రూ.4 కోట్లతో కంప్యూటర్లు, ఇంటర్నెట్ ప్యానల్స్, ఎంఎయు పోర్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు వెయిటింగ్ హాల్, రెస్ట్ రూమ్ లు వంటి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు రూపకల్పన చేశారు. వీటితో పాటు తాజాగా ప్రమోషన్ ఆఫ్ యూనివర్సిటీ రిసర్చ్ అండ్ సైంటిఫిక్ ఎక్సలెన్సీ (పి యు ఆర్ ఎస్ ఈ) కింద కోసం ప్రతిపాదనలను పంపించారు సైన్స్ లో ఆధునిక పరిశోధనల కోసం గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలకు కేంద్ర ప్రభుత్వం పి యు ఆర్ ఎస్ సిఈ కింద నిధులు అందజేస్తుంది. అలానే పండు ఇంప్రూవ్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (ఎఫ్ ఐ ఎస్ టి) కోసం బోటనీ , బయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, మైక్రోబయాలజీ, కెమిస్ట్రీ శాఖలు నిధుల కోసం ప్రతిపాదనలను

-5లో

ఖరీఫ్ సాగుపై ఆర్బికె సహాయకులకు శిక్షణ

విశాలాంధ్ర- బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలానికి చెందిన రైతు భరోసా కేంద్రం సహాయకులకు ఖరీఫ్,24 సీజన్ సమాయత్తం పై గురువారంమండల వ్యవసాయ అధికారి జి.రామకృష్ణయ్య తో కలిసి స్థానిక బద్వేల్ అర్బన్ రైతు భరోసా కేంద్రం నందు శిక్షణ సమీక్ష నిర్వహించారు. జీలుగ, జనుము, పిల్లి పెసర వంటి పచ్చి రొట్ట ఎరువుల విత్తన పంపిణీ, రసాయనిక ఎరువుల సరఫరా ప్రణాళిక వంటి అంశాలపై సమగ్రంగా చర్చించ డం జరిగింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ చాలా ఆశాజనకంగా ఉంది..రైతులకు సాంకేతిక సలహాలు ఇవ్వడం తప్పనిసరి. అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలి. ప్రస్తుతం సాగులో ఉన్న పంటల పై చీడ పీడల ను గుర్తించి రైతులకు సస్య రక్షణ చర్యలు సూచించాలి. రైతులకు అందుబాటులో ఉండాలి. రైతు భరోసా కేంద్రం రిజిస్టర్స్ ను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ప్రతి పంట సాగులో విత్తన శుద్ధి, ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబించాలి. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో కలిసి పని చేసే రైతుల సంఖ్య, విస్తీర్ణము పెంచాలి.. క్షేత్ర స్థాయి సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ మండల వ్యవసాయ అధికారి కే జి. రామకృష్ణయ్య రైతు భరోసా కేంద్రం సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాలివీడు ప్రజల ఋణం తీర్చుకుంటాం

మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర- గాలివీడు: తన సోదరుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించ డంలో మంచి మెజారిటీని తెచ్చిపెట్టిన గాలివీడు మండల ప్రజల ఋణం తప్పక తీర్చుకుంటామని రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గాలివీడులో పర్యటించిన ఆయన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన సోదరుడు గెలుపు కోసం శక్తి వంచన లేకుం డా కృషి చేసిన కార్యకర్తలకు, అభిమానులకు ఎప్పుడూ ఋణపడి ఉంటామని తెలిపారు. మండిపల్లి విజయం కోసం శ్రమించిన ప్రతీ ఒక్కరినీ గుర్తించుకుని పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో స్థానిక నాయకత్వంతో మమేకమై మండల ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చేం దుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్



విశాలాంధ్ర- రామాపురం : కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ పరిధిలో కొండ వాండ్లపల్లి రోడ్డు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను గురువారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ ఐ వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. వివరాలు లోకి వెళ్తే అక్రమంగా ఇసుకను రాయచోటికి తరలిస్తూ ఉండగా ముందస్తు సమాచారంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు రామాపురం పోలీసులు వెళ్లి ఇసుక ట్రాక్టర్ రామా పురం పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు ట్రాక్టర్ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కడప ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైన ఆదరణ

కడప కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజలకు ఒక్క రూపాయి కూడా పంచలేదు అయిన కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీపైన మా పైన ఆదరణ చూపించారని కడప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఫ్జల్ ఖాన్ అన్నారు. గురువారం కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో కడప అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్ విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ వైఎస్ షర్మిలమ్మకి, అఫ్జల్ కు ఓట్లు వేసినందుకు కడప ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. మాది ఓటమి కాదు. గెలుపు అన్నారు.15 రోజుల్లో కడప ప్రజలు మమ్మలను భాగా ఆదరించారన్నారు. కడప నియోజకవర్గ ప్రజల ప్రతి సమస్య పైన పోరాడుతూ ప్రజా సేవ చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటామని కొనియాడారు. ఇతర పార్టీలు ఏజెంట్లకు డబ్బులు ఇచ్చారు. కానీ మా మీద అభిమానంతో పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ఏజెంట్లు కూర్చొని మాకు సహకరించారు. ప్రతి ఏజెంట్ కు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను . నేను అమ్ముడుపోయానని దుష్ప్రచారం చేసినారు కానీ నేను కాదు అమ్ముడు పోయింది అంజాద్ బాషా అమ్ముడు పోయారని అఫ్జల్ ఖాన్ అన్నారు. ఈ ఎన్నికల లో అంజాద్ బాషాకు ప్రజలు బుద్ధి చెప్పారాన్నారు. కడపలో భూకబ్జాలు, దర్గా స్థలాలు, రౌడీయిజలకు, రియల్ ఎస్టేట్ కమిషన్లకు పాల్పడ్డారని వాటికి ఇప్పుడు బ్రేకులు పడ్డాయి అన్నారు. ముస్లిం మత గురువులు పైన మరియు మైనార్టీల పైన 49 తప్పుడు కేసులు పెట్టారన్నారు. అంజాద్ భాష కు ముస్లిం ఓట్లు అవసరం లేదు అనడం సిగ్గుచేటన్నారు. అఫ్జల్ ఖాన్ కు 2వేల ఓట్లు కూడా రావు అని ఎగతాళి చేసి, జగన్మోహన్ రెడ్డి గారికి నాపైన తప్పుడు సమాచారం ఇచ్చి నాకు ఎలాంటి పదవులు రాకుండా నా రాజకీయ భవిష్యత్ ను అడ్డుకున్నారు. కాని కడప ప్రజలు మాత్రం నాకు అండగా నిలబడి 24,500 ఓట్లు నాకు వేశారు ఎవరైతే నన్ను తక్కువ అంచనేసారో వాళ్లకు ఇప్పుడు నేను ఏంటో అర్థం అయింది అనుకుంటా మాధవి రెడ్డి ఇంట్లో దురుతాం అని చెప్పడం వారిని తిట్టడం నిజంగా సిగ్గుచేటన్నారు. ఒక ఆడపడుచు తల్లితో సమానం అని తల్లిగా భావించాలని, అంజాద్ బాషా కంటే శ్రీనివాసులు రెడ్డి వంద రెట్లు మేలన్నారు. ఇప్పుడు ప్రజలు ఎంచుకున్న ప్రభుత్వం కడప స్టీల్ ప్లాంటు, డ్రైనేజ్, రోడ్లు, నీటి సమస్యలను పరిష్కరి స్తుందని ఆశిస్తున్నాను. ప్రజల సమస్యల పరిష్కరిం చడంలో విఫలమైతే ప్రజల తరఫున పోరాడడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని కడప ప్రజలు సమస్యలు పరిష్కరించే వరకు కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, హమీద్, రషీద్, కదిరి ప్రసాద్ గౌడ్, ఆసిఫ్ ఖాన్, ఆర్. శ్రీనివాసులు, గంగయ్య పాల్గొన్నారు.

కూటమి శ్రేణుల సంబరాలు

డప్పువాయిద్యాలతో ర్యాలీ- పెద్దఎత్తున బాణాసంచా పేలుళ్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల విజయాన్ని హర్షిస్తూ తెదేపా, జనసేన, భాజపా శ్రేణులు గురువారం ఎర్రగుంట్లలో పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. తొలుత నాలుగు రోడ్ల కూడలి నుండి బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాల మధ్య ర్యాలీగా కడప రోడ్డులోని టీడీపీ కార్యాలయం చేరుకున్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. మిఠా యిలను పంపిణీ చేశారు. నాయకులు తప్పెట్ల మధు సూదన్‌రెడ్డి, కమలాపురం రాజగోపాల్‌రెడ్డి, మేకల జగన్‌మోహన్‌రెడ్డిలను శ్రేణులు పూలమాలలు, దుశ్శా లువలతో సత్కరించా రు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, ఆది, భూపేష్ జిందాబాద్ అంటూ శ్రేణులు నినదించారు. వారు మాట్లాడుతూ జమ్మలమడుగు ఎమ్మెల్యేగా ఆదినారాయణరెడ్డి విజ యం సాధించడం తమకు సంతోషం కలిగిస్తోం దన్నారు. ఆదినారా యణరెడ్డి, కడప పార్లమెంటు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు ఏర్పడుతాయని వారు ధీమా వ్యక్తం చేశారు. వైకాపా పాలనకు విముక్తి కలగడం ద్వారా రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధికి ఆస్కారం ఏర్పడేలా ప్రజలు బలమైన తీర్పునిచ్చారని వారు విశ్వసించారు. ఈ విజయంలో భాగస్వాములైన టీడీపీ, జనసేన, భాజపా శ్రేణులకు వారు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

ఈసారైనా రాష్ట్రానికి న్యాయం చేయండి చంద్రబాబూ : తులసిరెడ్డి

విశాలాంధ్ర -వేంపల్లి: కనీసం ఈసారైనా ఆంధ్రప్రదేశ్ కు న్యాయం చేయాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి కాబోయే చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా 2014 లో నాటి కేంద్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్ర ప్రదేశ్ కు అనేక వరాలు ప్రకటించిదని .అవి సంజీవినీ లాంటి ప్రత్యేక హోదా. రాయలసీమకు,ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ. పోలవరం ప్రాజెక్టు .కడప జిల్లాలో స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటు. దుగరాజపట్నం ఓడ రేవు. విశాఖ రైల్వే జోన్ ఉన్నాయన్నారు. 2014 నుండి 2019 వరకు రాష్ట్రం లో టీడీపీ అధికారం లో వున్న ప్పటికీ కేంద్రం లో బిజెపి కి పూర్తి మెజారిటీ వున్న కారణంగా పైన పేర్కొన్న వరాలు అమలు కాలేదన్నారు. కానీ ఈ సారి బిజెపి కి కేంద్రంలో పూర్తి మెజారిటీ లేదు. టిడిపి పై ఆధారపడాల్సి ఉందన్నారు. కాబట్టి ఈ సారైనా పై వరాలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు.

చంద్రబాబు సూపర్ సిక్స్ సూపర్ హిట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి ఆర్ మాధవి రెడ్డి విజయానికి ఆరు హామీలు సోపనాలనీ 4 వ క్లస్టర్ ఇంచార్జ్ సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాజా ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా మేనిఫెస్టో రూపొందించదనీ అన్నారు. ఆ ఆరు హామీలు సూపర్ సిక్స్ గా విడుదల చేసింది వాటిని నేను నా క్లస్టర్ నెంబర్: 4పరిధిలో గల 10,11, 12,వ డివిజన్లో ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించి తెలుగుదేశం పార్టీ టెలిగ్రామ్ బాట్ ద్వారా హౌస్ ఎన్రోల్మెంట్ చేయడమైనదనారు. నాతో పాటు మూడు డివిజన్ల యూనిట్ ఇన్చార్జీలు, 21 మంది,,బూత్ ఇన్చార్జిలు, కలిసి ప్రజల్లోకి తీసుకొని పోవడం వలన మా పరిధిలో 3964 ఓట్లు మెజారిటీ వైసీపీ పైన సాధించామని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో మా పరిధిలోని అన్ని ప్రజా సమస్య లను మా ఎమ్మెల్యే మాధవి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజల వైపు నుండి ఎటువంటి వినతులు వచ్చిన వాటిని వెంటనే ఆమె దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిం చేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.

.. జీతాలు లేవు

(మొదటి పేజీ తరువాయి) విన్నవించారు. గురువారం ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిని ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు ఎమ్మెల్యే ను కలిసి ఆరు నెలలుగా తమకు జీతాలు లేవని.. జీతాలు మంజూరు చేసి తమను ఆదుకోవాలని ప్రాధాయపడ్డారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పారిశుద్ధ్య విభాగపు కాంట్రాక్టర్ వీరికి జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేదంటే కాంట్రాక్టర్ ను మార్చుతామని పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో ప్రతి నెలా జీతాలు అందేలా చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

మూడోసారి ప్రధానిగా మోదీ

ఎన్నికపై హర్షం

విశాలాంధ్ర-చెన్నూరు : భారతదేశంలో మూడోసారి మోదీ ప్రధాని ఎన్నుకోవడం జరిగిన సందర్భంగా చెన్నూర్ మండల బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు స్వీట్స్ పంచడం జరిగింది. మోదీ ఆధ్వర్యం లో ప్రపంచంలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది.కాబట్టి మోదీ ప్రధాన మంత్రి కావడం బీజేపీ అభిమానులు, నాయకులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గాది భాస్కర్, రామసుబ్బయ్య, రెడ్డి ప్రసాద్, రవి, రమణ, శ్రీనివాస్ రాజు, మునిసుబ్బారెడ్డి, సరోజమ్మ, రమేష్ రెడ్డి, వెంకట రమణ, ప్రతాప్, శివరాం రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు "గుర్రం వెంకట రాఘవేంద్ర నాయుడు" 3వ వర్ధంతి పురస్కరించుకొని వీరి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల మహాత్మా గాంధీ నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు మున్సిపాలిటీ పరిధిలో యాచక వృత్తితో జీవిస్తున్న సాధువులకు బిచ్చగాళ్లకు వృద్ధులకు 100 మంది కి ఆహార పొట్లాల (చిత్రాన్నం, పెరుగన్నం, స్వీట్, అరటిపండు) గల ఆహార పదార్థాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రం రఘునాథ నాయుడు,చంద్రిక,పూజిత, చేయూత చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మోతె ఉపేంద్ర, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, శివశంకర్, ఉదయ్ శంకర్ పాల్గొన్నారు.

మండలంలోని విత్తనాల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-కమలాపురం : మండలంలోని విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందుల దుకాణదారులో మండల వ్యవసాయ అధికారిని ఎం సరస్వతి అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణదారులతో ఆమె మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలుతో పాటు అనుమతి గల విత్తనాలు, ఎరువులు పురుగు మందులను మాత్రమే విక్రయించాలని సూచించారు. మండలంలోని ప్రతి దుకాణదారుడు నిబంధనలకు లోబడే ఎరువులు విత్తనాలు, పురుగుమందుల,అమ్మకాలను జరపాలని సూచించారు. ఎం. ఆర్. పి ధరలకు లోబడే అమ్మకాలు జరపాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకొంటామని తెలియచేసారు. అలాగే స్టాక్ రిజిస్టర్లు మరియు ధరల పట్టిని పరిశీలించారు.రైతులు కూడా కొన్న ఎరువులు, విత్తనాలు మరియు పురుగు మందులకు తప్పనిసరిగా రసీదులు పొందాలని కోరారు, అనుమతి ఉన్న దుకాణదారుల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలనీ రైతులకు సూచించారు. అంతకుముందే పలు రికార్డులను పరిశీలించి డీలర్స్ కు తగు సూచనలు సలహాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలోని డీలర్స్ పాల్గొనడం జరిగినది.

వైవియు ఎల్ఎల్బీ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఎల్.ఎల్.బి (సి బి సి ఎస్ విధానం) 3,5 సెమిస్టర్ల పరీక్ష ఫలితాలు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ గురువారం విడుదల చేశారు. ఉపకులపతి తన చాంబర్లో కుల సచివులు ఆచార్య వై.పి .వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్ ఈశ్వర్ రెడ్డి తో కలిసి ఫలితాల విడుదల అనంతరం మాట్లాడారు. ఎల్.ఎల్.బి ఐదేళ్ల కోర్సులో మూడో సెమిస్టర్ పరీక్షల్లో 50 శాతం, ఐదో సెమిస్టర్ పరీక్షల్లో 74.68 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని వివరించారు. మూడేళ్ల ఎల్.ఎల్.బి కోర్సుకు సంబంధించి మూడో సెమిస్టర్ లో 67.37 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. అలానే ఐదవ సెమిస్టర్ లో 70.55 శాతం మంది పాసయ్యారని తెలిపారు. వీటితోపాటు ఎల్.ఎల్.బి (ఐదేళ్ల డిగ్రీ) 7,9 సెమిస్టర్ ఫలితాలు వెల్లడించారు. 7 సెమిస్టర్ లో 87.32 శాతం మంది, 9 సెమిస్టర్ లో 80.34 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ విభాగ సహాయ అధికారి డాక్టర్ గంగయ్య పాల్గొన్నారు.

నారా లోకేష్‌తో ప్రవీణ్‌కుమార్ రెడ్డి భేటి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఉండవల్లిలోని చంద్ర బాబు నివాసంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ప్రొద్దుటూరు టీడీపీ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి భేటి అయ్యారు. ఎన్నికల్లో భారీ విజయం సాధించిన నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయ నకు పలు విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని అందిం చారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన బీసీ నేత నందం సుబ్బయ్య హత్య కేసుని సీబీడీతో విచారణ చేయించి అసలైన దోషులను శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 5ఏళ్ల రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అవినీతి, అక్రమ, అరాచక పాలనపై విచారణ జరిపించాలని, ప్రొద్దుటూరు నియోజక వర్గానికి మెడికల్ కాలేజి వచ్చేలా చూడాలని కోరారు. రోడ్లు, డ్రైనేజీ, వైద్యం వంటి మొదలగు మౌళిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మం జూరు అయ్యేలా చూడాలని, 5ఏళ్ల పాటు కష్టకాలం లో పని చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పదవులలో గుర్తింపు కలగించాలని కో రారు. యువగళం పాద యాత్రలో లోకేష్ మీద కోడి గుడ్డు దాడి, అలాగే రాజా ఫౌండేషన్(డాడి హెూం) రాజారెడ్డి హత్య కేసును తప్పుదారి మళ్లించడంలో ముఖ్య పాత్రధారి సీఐ ఇబ్రహీం పైన ఎంక్వొరి చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపైన పెట్టిన తప్పుడు అక్రమ కేసులను ఎత్తివేసి, ఆ తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రొద్దుటూరు మున్సిపాల్టిలో గత మూడేళ్లుగా జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని, ఉక్కు పరిశ్రమ స్థాపనకు కృషి చేయాలని, ప్రొద్దుటూరులో చిన్న, మధ్య తరహ పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకు ఉపాధి కల్పించాలని నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు.

సమ్మర్ క్యాంప్‌ను తనిఖీ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో గురువారం వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌ను జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి యస్.అమీరుద్దీన్ తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన విధ్యార్థులను సమ్మర్ క్యాంప్‌లో జరిగిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ప్రతి ఏటా సమ్మర్ క్యాంప్‌లో విధ్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత వైమానికదళ ఏఈ వెంకటకొండయ్య, ఉపాధ్యాయురాలు యస్. నిర్మలజ్యోతి మాట్లాడుతూ పర్యావరణం గురించి గాలి, నీరు, శబ్దం, కలుషితమైతే అడవులు, పశువులు, పక్షులు, భూమి తదితర విశపూరితమైన మాన వాళికి ముప్పుగా మారుతాయన్నారు. కనుక ప్రతి ఒక్కరూ వీలైనప్పుడు మొక్కలను నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చెంగ్రాయుడు, వెంటకస్వామి, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, సిబ్బంది పాల్గొన్నారు.

138మందికి అడల్ట్ బిసిజి వ్యాక్సిన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: టీబీ రోడ్డులోని 6వ సచివాలయం నందు 18సంవత్సరాలు పైబడిన వారికి క్షయ వ్యాధి నివారణ కొరకు ముందు జాగ్రత్త చర్యలో మొదటి విడతలో భాగంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు, పొగత్రాగువారికి, గతంలో టీబీ వచ్చిన వారి కుటుంబసభ్యులకు బిఎంఐ 18కంటే తక్కువ ఉన్న వారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు 60సంవత్సరములు పైబడిన వారికి 138మందికి అడల్ట్ బిసిజి వ్యాక్సిన్‌ను సిబ్బంది వేయడం జరిగింది. అన్ని అంగన్వాడి సెంటర్స్ నందు అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు డిప్యూటీ పారామెడికల్ అధికారి శంకరయ్య, టీబీ సూపర్‌వైజర్ బి.రాజారత్నం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఎంవి సుబ్బారెడ్డి, టిబి హెచ్‌వి సిద్ధారెడ్డి, ఏఎన్ఎం గృహలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

అధినేతను కలిసిన పుట్టా కుటుంబసభ్యులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి నారా చంద్రబాబు నాయుడును మైదుకూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తన తనయులు కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం పార్టీ అధినేత చంద్రబాబుకు నియోజకవర్గ సమస్యలపై అధినేత దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి నాయకున్ని దృష్టిలో పెట్టుకోవాలని నియోజకవర్గ అభివృద్ధి, ప్రతి గ్రామం అభివృద్ధి చెందేవిధంగా చూసుకోవాలని అధినేత హామీ ఇచ్చినట్లుగా త్వరలో పార్టీ ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారానికి చేసేందుకు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పుట్టా తనయుడు పుట్టా మహేష్ ఏలూరు పార్లమెంట్ సభ్యులుగా ఎంపిక కావడంతో అభినందించారు. ఈ గెలుపు ప్రజలకు అంకితం చేయాలని వారు సూచించారు.

కడప ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన తుంగ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప మ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, శ్రీవాస రెడ్డి దంపతుల ను పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన జనసేన పార్టీ నాయకులు తుంగా రమణయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా ప్రజల ఆదరణ పొంది విజయం సాధించిన మాధవి రెడ్డికి సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డికి అభినంద నలు తెలుపుతున్నామని అన్నారు.

మల్లయ్య కొండపై మొక్కులు చెల్లింపు

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధించిన సందర్భంగా తంబళ్లపల్లి మల్లయ్యకొండలోని శివయ్యకు మొక్కులు చెల్లించుకున్నారు.టీడీపీ జాతీయ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేస్తున్న సందర్భంగా,అదే విధంగా రాయచోటి నియోజకవర్గం టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయం సాధించడంతో గాలివీడు మండలంలోని పూలకుంట బోరెడ్డి గారి పల్లి గ్రామ పంచాయతీలకి చెందిన సర్పంచ్ పార్థసారథి రెడ్డి ,మాజీ సర్పంచి మహమ్మద్ రఫీ , స్థానిక టీడీపీ నాయకులు రామంజులు రెడ్డి,నాగేశ్వర రావు ,టోపీ వలి కొండారెడ్డి, వెంకట్రామిరెడ్డిలు గురువారం స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

లోకేష్‌ను కలిసి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుటుంబసభ్యులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విజయవాడలోని ఉండవల్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నివాసంలో మంగళగిరి ఎమ్మెల్యే లోకేష్ బాబును ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, యువ నాయకుడు మెట్టుపల్లె అమల్ రెడ్డి, రవిరెడ్డిలు కలిశారు. ఈ సంధర్భంగా లోకేష్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం లోకేష్ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని అభినందించారు.

సమ్మర్ క్యాంప్‌ను సందర్శించిన గ్రంథాలయ సంస్థ కార్యదర్శి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పుట్టపర్తి నారాయణ ఆచార్యుల ప్రథమ శ్రేణి గ్రంథాలయం నందు గురువారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ సందర్శించారు. సమ్మర్ క్యాంపులో జరిగే వివిధ కార్యక్రమాలను టెలికాస్టింగ్ ఆఫ్ ది మోరల్ స్టోరీస్ స్టోరి లిజనింగ్ స్టోరి రైటింగ్, మ్యాథమ్యాటిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇండోర్ గేమ్స్, చెస్, క్యారమ్స్ మొదలగు వివిధ ఆక్టివిటీలను నిర్వహించే విధానమును అడిగి తెలుసు కున్నారు. మొదటగా స్టోరీ రీడింగ్ స్టోరి లిజనింగ్ కార్యక్రమాలను సమ్మర్ క్యాంప్‌లో లాప్‌ట్యాప్ సిస్టం ద్వారా టెలిక్యాస్ట్ చేశారు. ఆ తర్వాత మ్యాథమేటిక్స్ క్లాస్ సమయంలో జనరల్ మ్యాథ్స్ అవేర్నెస్ మరియు డివిజిబిలిటీ ఆఫ్ రూల్ 11గురించి మరియు క్రో-ఫ్రైమ్ గురించి సంయుక్తరాణి బోధించారు. చాడ మునిరెడ్డి బోర్డుపై సుమతీ శతకం పద్యమును మరియు కథను బోర్డు మీద రాసి దాని అర్థము భావమును విధ్యార్థుల చేత చదివించి వాటి యొక్క భావం గురించి వివరించారు.

చల్లా రాజగోపాల్ ముందస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ముందస్థు జన్మదిన వేడుకలను పట్టణంలోని స్ధానిక కృష్ణాలయంలోని ఆయన కార్యాలయంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయనకు పూల మాలలు వేసి కేక్ కట్ చేపించారు. చల్లా రాజగోపాల్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి ఉన్నత స్ధానంలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెన్నంరాజుపల్లి, కల్లూరు గ్రామాల చల్లా అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రసాద్ బాబును సన్మానించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజక వర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించడానికి సహకరించినందుకు కృతజ్ఞతగా గురువారం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగా రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డులో గల సుగవాసి ప్రసాద్ బాబు కార్యాల యానికి వెళ్లి శాలువాతో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబుని సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సుగవాసి ప్రసాద్ బాబు కూడా సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఏగా విజయం సాధించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇద్దరు రాయచోటి రాజకీయాలపై ఏకాంతంగా గదిలో అర్ధగంట పైన చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష, టిడిపి నేతలు సుగవాసి శ్రీనివాసులు, మదన్మోహన్ రెడ్డి, మంత్రి శివారెడ్డి, దేవగోపాల్ నాయుడు, మన్నేరు రామాంజనేయులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

– ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి : జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి మిషన్ లైఫ్ వారోత్సవాలను ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కలగజేయడానికి విద్యార్థులతో కలసి పాఠశాల నుండి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు . ర్యాలీలో విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టుకుని మొక్కలు నాటుదాం- కాలుష్యాన్ని నివారిద్దాం, ప్లాస్టిక్ బ్యాగులు వద్దు- గుడ్డ సంచులే ముద్దు" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. భూమండలంపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. పర్యావరణ హితమే మన అందరి అభిమతం కావాలన్నారు. ఎక్కడ పచ్చదనం ఉంటుం దో అక్కడ ఆరోగ్యకర సమా జం ఏర్పడుతుందన్నారు. ప్లాస్టిక్ ను అధికంగా వాడడం, అడవుల నరికి వేత, ఏసీలు, ఫ్రిజ్ లు ఎక్కు వగా వాడ డం, పారి శ్రామిక వ్యర్థా లు నదులలో కలిసిపోవడం మొదలగు కారణాల వలన పర్యావర ణానికి ముప్పు ఏర్పడు తుందన్నారు. వర్షాభావ పరిస్థితు లు ఏర్పడడం, సూర్య తాపం పెరగడం జరుగుతోందన్నారు. పర్యావర ణానికి ముప్పు కలిగిస్తున్న చర్యలను తగ్గించడం మనందరి సమిష్టి బాధ్యత అన్నారు. దానికోసం నీటి వృధాను అరికట్టాలని, విద్యుత్ ను ఆదా చేయాలనీ, వ్యర్ధాల పునర్వినియోగం పై దృష్టి సారించాలన్నారు. జూన్ 12 నుండి 19 వరకు ఒక వారం పాటు మిషన్ లైఫ్ కార్యక లాపాలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు,మండల విద్యాశాఖ అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుదా మంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఏ డి ప్రసాద్ బాబు, ఏపీ ఓ ఎస్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, సమగ్ర శిక్ష సెక్టొరల్ సిబ్బంది కరుణాకర్, బాలాజీ, మధుసూదన్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

విశాలాంధ్ర - వేంపల్లి: ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయంసాధించిన సందర్బంగా ఆంధ్రప్రదేశ్ ఆమ్ఆద్మీపార్టీ తరుపున కడప జిల్లా ఆప్ కోఆర్డినేటర్ రహమతుల్లా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు శుభాకాంక్షలు తెలిపారు మరి ఈ సందర్బంగా రహమతుల్లా మాట్లాడుతూ గత10 ఏళ్లగా ఏపీకి రావలిసిన ప్రత్యేక హెూదా పోలవరంనిధు లు విశాఖరైల్వే జోన్ ఇవ్వకుండా కేంద్రబీజేపీమోడీ ప్రభుత్వం మనకు మన రష్టానికి నమ్మకద్రోహం చేస్తూనే వస్తుంది అని రహమతుల్లా గుర్తుచేశారు గతంలోను ముఖ్య మంత్రి హెూదాలో మీరు సైతం ధర్మాపోరాటదీక్షలుచేశారు రాష్టం కోసం మీదీక్షకు మా ఆమ్ఆద్మీపార్టీఅధినేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సైతం అటుఢిల్లీలో ఇటు ఏపీలో మీకుమద్దత్తుగా నిలిచారు 2019లో మీకోసం క్యాపింగ్ కూడా చేశారు ఏనాటి పుణ్యఫలితమో తెలియదుకని మళ్లి 10ఏళ్లతరువాత రాష్టానికి రాష్టప్రజలకు మీకు ఇండియా కూటమిరూపంలో ఒకమంచి అవకాశం వచ్చింది కావున మరోమరుఎన్ డి ఏ కూటమి బీజేపీని నమ్మిమోసపోయే బదులు ఇండియా కూటమికి మద్దత్తుఇచ్చి ఇండియా కూటమిని కేంద్రంలో బలపరచి ఏపీకి10ఏళ్ల ప్రత్యేక హెూదా పెట్టుబడులు పోలవరం నిధులు విశాఖ రైల్వేజోన్ ఉచిత విద్యుత్ విద్యా వైద్యం ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తప్పకుండా ఇస్తాము అని రాహుల్ గాంధీ అన్నారన్నారు. వాటితోపాటు బాబు గ్యారెంటీ సూపర్ 6 పథకలు అమలులోకితెచ్చి ఒకపక్క ఆంధ్రప్రదేశ్ రాష్టని మరోపక్క భారతదేశని అభివృద్ధిపథంలో నడిపేదిశగా నిర్ణయం తీసుకోవాలని ఇండియా కూటమి తోనే మనభారతదేశం ప్రజాస్వామ్యం రాజ్యాంగ రక్షణ వంటి అంశాలపైనే భవిష్యత్తు ముడి పడి ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా తో పెట్టుబడులు పోలవరం నిధులు విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం అధికారంలో లేనప్పుడు ధర్నాలు దీక్షలు చేయడం సహజమని ఇప్పుడు ఎంపీలు అయినా ప్రతి ఒక్క పార్లమెంట్ సభ్యుడు బాధ్యత అని ఇండియా కూటమికి మద్దతిచ్చి రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం నిల్పాలని ఆంధ్రప్రదేశ్ లోని టిడిపి జనసేన. వైసీపీ.అన్ని పార్టీల నాయకులను రహమతుల్లా కోరారు.

గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్ట్



విశాలాంధ్ర-కడప : కడప నగరం టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులతో పాటు బాలుడిని అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ ఇబ్రహీం తెలిపారు. గురువారం టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 7 గంటల సమయంలో టూటౌన్ ఎస్.ఐలు ఎం.ఎన్.ఎస్.రాయుడు, ఎం. ఖాన్‌లు వారి సిబ్బందితో మాసాపేట దొరల గోరీలు వద్ద కడప నగరంకు చెందిన షేక్ సమీర్, షేక్ మహమ్మద్ ఘోసే, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ సమీర్‌లతో పాటు బాలుడిని అరెస్టు చేసి వారివద్ద వున్న 10 కేజీల 500 గ్రాముల గంజాయి, ఒక హెూండా మోటార్ సైకిల్, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు చేసిన బాలుడిని జువైనల్ హెూమ్‌కు తరలించామన్నారు. అరెస్టు అయిన ఈ నలుగురు ఆసిఫ్, అజ్జు అనే వ్యక్తుల వద్ద నుండి గంజాయి తెచ్చి కడప నగరం, చుట్టు ప్రక్కల విక్రయిస్తున్నా రన్నారు. గంజాయి నేరంలో పాల్గొన్న వారిపై హిస్టరీ షీట్లు తెరుస్తామని సి.ఐ తెలిపారు. పదేపదే ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై పి.డి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.

మొక్కులు తీర్చుకున్న వ్యాపారి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో పెమ్మాడపల్లి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నారాయణ రెడ్డి మొక్కులు తీర్చుకున్నారు. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందితే పట్టణంలోని సాయిబాబా ఆలయంలో అన్నదానానికి రెండు ప్యాకెట్లు బియ్యం ,101 కొబ్బరికాయ దేవుడికి సమర్పిస్తానని కోరుకున్నారు. ఆ భగవంతుడు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని ఎమ్మెల్యేగా గెలిపించినందుకు తన మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి గారి కుటుంబ సభ్యులతో పాటుగా సర్పంచ్ వాసు మాజీ సర్పంచ్ బసయ్య దేరంగుల వెంకటేశ్వర్లు పల్లపు నాగేంద్రబాబు కోటకొండ రవిశంకర్ సర్వేయర్ రవి బహుజన ప్రజా గళం రాష్ట్ర అధ్యక్షుడు అబ్బవరం నాగేశ్వర, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాముడి గెలుపుతో మొక్కబడి తీర్చుకున్న కార్యకర్తలు

విశాలాంధ్ర-రాయచోటి: సార్వర్తిక ఎన్నికల్లో రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా మండపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయం సాధించడంతో టిడిపి కార్యకర్త ఉదయగిరి మల్లికార్జున గురువారం స్థానిక నాయకులు అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి మొక్కుబడిని తీర్చుకున్నారు. దుద్యాల గ్రామదేవత కొత్తపురమ్మ తల్లికి 101 టెంకాయలు కొట్టి తన మొక్కను తీర్చుకున్నట్టు తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓ ప్రభంజనం సృష్టించిందని తెలిపారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు రాక్షస పాలనకు చమర గీతం పాడారని తెలిపారు రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు తోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ప్రజల కల నెరవేరిందని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామం దొడ్డి చేను వడ్డేపల్లి బస్టాప్ వద్ద ఆర్టిసి బస్సు ఢీకొన్న సంఘటనలో కుంచపు సుబ్బులమ్మ 68 మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు శెట్టిపల్లి గ్రామం దొడ్డి చేను వడ్డేపల్లి కు చెందిన సుబ్బులమ్మ సంబేపల్లి కు రావడానికి బస్సు కోసం బస్టాప్ వద్ద ఉన్నట్లు తెలిపారు. ఎర్ర మొరంపల్లి బస్సు రాయచోటికి వస్తుండగా డిసి వడ్డేపల్లి బస్ స్టాప్ వద్ద జరిగిన ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. ఈమె భర్త రామయ్య ఐదు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి పిల్లలు లేరని ఒంటరిగానే ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విలియంరాజు సన్మానించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్దవటం మండలం విద్యాశాఖ అధికారిగా అట్లూరు మండల విద్యాశాఖ అధికారి విలియం రాజు గురువారం ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విధి నిర్వహణలో భాగంగా సమయపాలన దిశగా పాఠశాలకు రావాలని విద్యార్థులకు అందించే మెనూ నాణ్యత లోపం ఉంటే కఠినమైన చర్యలు తీసుకోబడునని ఆయన అన్నారు. మండల పరిధిలో ఉన్న ప్రతి పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణలో ఉండేటట్లుగా తీర్చిదిద్దాలని వంట ఏజెన్సీ వారు నాణ్యమైన మెనూ అందించే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీ మీటింగ్ పెట్టినప్పుడు తప్పకుండా హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వ కంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షు డు పుత్తా నరసింహారెడ్డి, యువ నాయకులు పుత్తా సాయి నరసింహారెడ్డి, యశ్వంత్ కిషోర్ రెడ్డి లు మర్యాదపూర్వ కంగా కలిశారు. విజయవాడ ఉండవల్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయా ల గురించి చర్చించిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అంతకుముందే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

..పరిశోధన ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి) పంపాయి. ఇప్పటికే గతంలో ఫిస్ట్ కింద నిధులు పొంది పరిశోధనలు వైవియూలో జరిగాయి.

పరిశోధనలో మేటిగా వైవియు

విశ్వవిద్యాలయం బోధన పరిశోధన పరంగా నిపుణులైన అధ్యాపకులు ఇక్కడ ఉన్నారు. నాణ్యమైన పరిశోధనలు చేస్తున్నం దువల్లే ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిధులు మంజూరు చేస్తున్నాయి. తద్వారా ఎకడమిక్ పరిశోధన పరంగా విద్యార్థులకు విశ్వవిద్యాలయానికి అత్యంత ప్రయోజనకరం. విశ్వవిద్యాలయ నాణ్యత ప్రమాణాలకు నెలవుగా తీర్చిదిద్దుతాం.

ఆచార్య చింత సుధాకర్, వైవీయూ వీసీ

శర వేగంగా అభివృద్ధి

రాష్ట్రంలో అత్యధిక ప్రాజెక్టులు పొందిన విశ్వవిద్యాలయం గా వై వి యు నిలు స్తుంది. ఒకేసారి 52 మంది పరిశోధకులకు ప్రాజెక్టులు మంజూరు కావడం అంటే అంత సామాన్యం కాదు. విశ్వవిద్యాలయం పట్ల పట్ల ఉన్న నమ్మకమే ఇందుకు కారణం. వైవియును పరిశోధనలో మేటిగా నిలుపుతాం.

వైవీయూ కుల సచివులు వైపి వెంకటసుబ్బయ్య

విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరం

ప్రస్తుత పరిస్థితుల్లో నిధులు, ప్రాజెక్టులు రావడం విద్యార్థుల భవిష్యత్తు కు అత్యంత ఉపయోగం కరం. విశ్వవిద్యా లయ ర్యాం కింగ్ పెరగడంలోను ఇవి దోహదపడతాయి.

డాక్టర్ టి చంద్రశేఖర్, సమన్వయకర్త, పీఎం ఉష (రూసా), వైవియు

ఝరికోన ప్రాజెక్టు కాల్వలకు మోక్షం లేదా?

సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు
ఝరికోన ప్రాజెక్టు నీరు సద్వినియోగం కోసం...మొరవ మరమ్మతులు చేయించండి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె కరువు ప్రాంతమైన మండల రైతుల కు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బాహుదా నది పరీవాహ క ప్రాంతం ఎగువ భాగమైన ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారు 14 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ సాగు నీటి కాలువల నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రంలో ఉందంటే అది ఝరికోన ప్రాజెక్టు అని చెప్పొచ్చు ఇప్పట్లో జరికోన ప్రాజెక్టు కాలువల కు మోక్షం లేనట్టు తెలుస్తోంది. ప్రాజెక్టు పూర్తి అయినప్పటి నుండి 14 సంవత్సరాల్లో పూర్తిస్థాయి లో నిండి మొరవ రావడం రెండు, మూడు సార్లు మాత్రమే దీంతో ఆ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న ఆయకట్టు దారులు ఎంతో సంతోషపడ్డారు ఇక తమ పొలాలు బీళ్ళు పెట్టవలసిన అవసరం లేదని కలలు కన్నారు అయితే వాళ్ళ కన్న కలలు కలగానే మిగిలిపోయాయి కాలువలు ఊసే లేకపోవడంతో వాళ్ల పొలాలు బీళ్లుగాన్నే మిగిలిపోయాయి ఈ ప్రాజెక్టు కాలువలు పూర్తయితే సుమారు పదివేల ఎకరాలు సాగవుతుంది. వర్షాలకు ఝరికోన ప్రాజెక్టు నిండు కుండలా మారింది అయితే ఇప్పటికైనా నీటి కాలువల పనులకు మోక్షం ఎప్పుడొస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కరువంటే టక్కున గుర్తుకొచ్చే ప్రాంతం ఏదైనా ఉందంటే రాయలసీమ అందులో బాగా వెనుకబడిన ప్రాంతం సుండుపల్లి లోని ఎగువ ప్రాంతాలు అని చెప్పొచ్చు రాయ చోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం చిత్తూరు జిల్లాలోని కెవిపల్లి మండ లాలకు తాగునీరు సుండు పల్లె మండల రైతులకు సాగునీరు తాగునీరందిం చే లక్ష్యంగా నిర్మించిందే ఝరికోన ప్రాజెక్టు అని ప్రాజెక్టు 0.75 టిఎంసిల నీటి సామ ర్ధ్యంతో ఈ ప్రాజెక్టును 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్య మంత్రి దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రారంభిం చారు. 2010 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యింది జరుగు తున్న ప్రాజెక్టు కట్టి 14 సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ ప్రాజెక్టు సాగు నీటి కాల్వ లు లేక ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడటం లేదు సుం డుపల్లి మండలం సంబేపల్లి మండలా లకు కలిపి పది వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వా లని ప్రభుత్వ లక్ష్యంతో తొలుత ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. అయితే ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం అని పరువు అంటున్నారు.

కాలువల నిర్మాణం ఎప్పుడో...?: అప్పటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలైన ఆయన మరణం తర్వాత ఈ ప్రాజెక్టును పట్టించు కున్నవారు లేరన్న విమర్శలు ఉన్నాయి 2009 లో ముఖ్యమంత్రి అయినా రోశయ్య కాలువ నిర్మాణం పనుల సర్వే కోసం పదిహేడు కోట్ల విడుదల చేశారు అప్పట్లో సర్వే పనులు కూడా పూర్తిచేశారు అయితే కాలువల వ్యయం పెరగడంతో ఇప్పటికీ కాలువల పనులు మొదలు కాలేదు రోశయ్య అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకో గానే ఝరికోన ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం పూర్తిగా మారిపోయింది కాలువలు ఊసే లేకుండా ఈ ప్రాజెక్టు నుంచి పీలేరు నియోజకవర్గానికి సాగునీళ్ల పేరుతో తీసుకెళ్లిపోయారు దీంతో ఝరికోన ప్రాజెక్టు పైన రైతులు ఆశలు వదులుకున్నారు అయితే 2014 ఎన్నికలకు ముందు ఈ ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే కరవుతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు ఐదు సంవత్సరాలు గడిచి పోయి ఈ ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణం జరిగితే సుండుపల్లి మండ లంలోని రైతులకు ఎంతగానో ఉపయోగక రంగా ఉంటుంది మండలంలో చాలా గ్రామాలలోని చెరువులకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్రాగునీటి పథకాలను ఏర్పాటు చేసుకోవచ్చు తమ ప్రాంతానికి కాల్వల ద్వారా నీటిని అందించాలని సుండుపల్లి మండల రైతులు ప్రజలు కోరుకుంటున్నారు.

మీట్స్ విద్యార్థులకు పుదుచ్చేరిలో ఇంటర్న్‌షిప్

విశాలాంధ్ర -మదనపల్లి: అంగళ్లు సమీపంలో గల మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళా శాల నందు బి.టెక్ మూడవ సంవత్స రము చదువుతున్న లేపాక్షి, సుశాంత్ రెడ్డి, జస్వంత్, యశ్వంత్ కుమార్ మరియు జాహ్నవి లు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పుదుచ్చేరి లో 6 వారల పాటు ఇంటర్న్‌షిప్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. విద్యార్థులు యొక్క సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని, ప్రస్తుతం ఉన్న లేటెస్ట్ టెక్నాలజీ అయిన మెషిన్ లెర్నింగ్ మరియు డేటా సైన్స్ పై ఈ ఆరు వారాలపాటు ఇంటర్న్‌షిప్ చేస్తారని ఆయన అన్నారు. ఈ నెల 10 వ తేదీన ఈ ఇంటర్న్‌షిప్ ప్రారంభం అవుతుందని ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

పొడదుప్పిని కాపాడిన గ్రామస్తులు

పోలీసుల సహకారంతో ఫారెస్ట్ సిబ్బందికి అప్పగింత

విశాలాంధ్ర- సిద్ధవటం: సిద్ధవటం మండలం టక్కోలు గ్రామపంచాయతీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న మామిడి చెట్లల్లో అటవీ ప్రాంతం నుండి గ్రామంలోకి వన్యప్రాణి పొడదుప్పి రావడంతో గ్రామ శు నకాలు వెంటబడి దాడి చేయడంతో తీవ్ర గాయాలతో ఉన్న వన్యప్రాణి గ్రామస్తులు కాపాడి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ ప్రాంతానికి చేరుకున్న పోలీసులు ఫారెస్ట్ సిబ్బందికి జరిగిన సమాచారం తెలిపి అప్పజెప్పారు ప్రథమ చికిత్స కోసం వెటర్నరీ వైద్యశాలకు కడపకు తరలించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీసులు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

లోకేష్ హామీపై మండల ప్రజల ఆశలు

విశాలాంధ్ర- సిద్ధవటం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువ గళం పాదయాత్రలో సిద్ధవ టం మండలం మాచుపల్లి - ఖాదర్ బంగ్లా వంతెన నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడంతో మండల ప్రజల్లో నూతన ఉత్సాహం ఏర్పడింది. ఏ అభివృద్ధి కార్యక్రమా లు జరగాలన్న కూడా ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమని వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల ప్రజలకు బ్రిడ్జి నిర్మాణం చేపడతా మని హామీ ఇచ్చారు. అధికారంలో ఐదు సంవత్సరాలు వైయస్సార్ పార్టీ ఉన్నా కూడా ఇచ్చిన హామీ నెరవేరలేదని మండల ప్రజ లు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా వ్యక్తి అయినా కూడా ఏమాత్రం అభివృద్ధి గురించి పట్టించు కోలేదని మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు కుమారుడు నారా లోకేష్ మండల ప్రజలకు వంతెన నిర్మాణం ప్రభుత్వం రాగానే అమలు చేస్తాం హామీ ఇవ్వడంతో నూతన ఒరవడి ఏర్పడింది. అలాగే తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు, పార్లమెం ట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు కూటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రభుత్వం రాగానే హామీ నెరవేరుస్తా మని వాగ్దానం ఇవ్వడంతో హామీ అమలవు తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

శనీశ్వరుడికి తైలాభిషేకం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండ లం పెద్దపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కనుములోపల్లె సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వర స్వామి దేవాలయం నందు గురువారం అమావాస్య, శనీశ్వరుని జయంతి కావడంతో స్వామివారికి తైలాభిషే కం ప్రత్యేక పూజలు నిర్వహించిన భాకరా పేట సర్పంచి ప్రతినిధి తుర్రా ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పీలేరు ప్రజల ఆశీస్సులే ఎమ్మెల్యే కిషోర్ కు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులే పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి శ్రీరామరక్షగా నిలిచాయని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ కార్యవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు అధ్యక్షులు నాయకులు ముఖ్య నేతలు టిడిపి కార్యకర్తలు నల్లారి అభిమానులు టిడిపి-జనసేన -బిజెపి కార్యకర్తలు సంయుక్తంగా కలసి సార్వత్రిక ఎన్నికలలో ప్రచారాలను ముమ్మరం చేశామని తెలిపారు. ఎలాగైనా తమ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ప్రచారం చేశామని పీలేరు నియోజకవర్గ ప్రజలందరూ వారి అండదండలతో వారి ఆశీస్సులతో అత్యధిక మెజార్టీని తెప్పించి పీలేరు ఎమ్మెల్యేగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని నిలబెట్టారని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి మరియు పీలేరు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని అలాగే ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తాము ముందుండి పరిష్కరిస్తామని కుప్పం రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా ఎవరు అధైర్య పడకండి :జయచంద్రారెడ్డి

విశాలాంధ్ర-బి.కొత్తకోట : రాష్ట్రవ్యాప్తంగా సునామీ లాంటి ఫలితాలతో కూటమి అభ్యర్థులు విజయం సాధించిన తంబళ్లపల్లి నియోజకవర్గం లో నేను ఓడిన నైతిక విజయం మనదే అని తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక జ్యోతి చౌక్ లో విజయోత్సవ సంబరాలు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ విజయోత్సవ సంబరాలకు మండలంలోని టిడిపి జనసేన బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు గెలుపు ఏపీ చరిత్రలో సువర్ణ అక్షరాలతో రాయపడు తుందన్నారు ఐదేళ్ల వైకాపా పాలనలో ఎన్నో అవమానాలు మానసిక భౌతిక వేధింపులు తట్టుకొని రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ధైర్యంగా ముందుకు అడుగు వేశారన్నారు. ఐదేళ్ల జగన్ రాక్షస పాలనలో ఆస్తులు పోగొట్టుకున్న వారున్నారని కొంతమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై సామాన్య ప్రజలు పై దౌర్జన్యాలు చేయడం కంటికి కనపడిన భూములు కబ్జా చేయడం సహించేది లేదన్నారు. ఇలాంటి వాటిలో పాల్గొని ప్రజలను ఇబ్బందులు గురి చేస్తే చట్ట పరిధిలో చర్యలు తప్పవని హెచ్చరించారు. తనకు మద్దతిచ్చిన ప్రతి కార్యకర్తకు నాయకులకు ప్రజలకు అన్ని వేళలా అండగా ఉంటానన్నారు. కూటమిలో భాగస్వాములైన జనసేన భాజపా నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి ఆయన అనుచరులు చేసిన అరాచకాలు భూ దోపిడీ ఇసుక దోపిడీని పరిశీలించి వారిని కటకట పాలకు పంపుతామన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఇబ్బంది పెట్టిన వైసీపీ నాయకులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన వారిని హెచ్చరించారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ప్రతి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కలుపుకొని ముందుకు సాగతానన్నారు. కొందరు నాయకులు ఇన్చార్జి మారుస్తారని మరొక నేతకు కట్టబెడతారనిదుష్ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు . పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి నియోజకవర్గక పోల్ కమిటీ చైర్మన్ కుడుం శ్రీనివాసులు టిడిపి యువ నాయకులు శెట్టిపల్లి లోకనాథ్ రెడ్డి క్లస్టర్ ఇన్చార్జి కనకంటి ప్రసాద్ డేరంగుల నారాయణ గంజి మోహన జనసేన నాయకులు చింతల కిరణ్ బిజెపి నాయకులు పాతకోట రమేష చాకనలరాజా కుడుము రంజిత్ బిరంగి సుబ్బన్న మగ్గాల రవి కనకంటి చంద్ర. ఎండి మస్తాన్ ఆది చావిడి కిట్టన్న తదితరులు పాల్గొన్నారు.

నిత్యం ప్రజా సంక్షేమాన్ని కోరే కుటుంబం పెద్దిరెడ్డి కుటుంబం

విశాలాంధ్ర-పీలేరు :ప్రతినిత్యం ప్రజా సంక్షేమంతోపాటు అభివృద్ధి సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తు ప్రజలతో మమేకమై వారికి తోడుగా ఉంటూ అండదండలు సహాయ సహ కారాలు అందిస్తున్న ఏకైక కుటుంబం పెద్దిరెడ్డి కుటుంబం. ఈ నేపథ్యంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి గాలిలో వైసీపీ మంత్రు లందరూ ఓటమి పాలయ్యారు. కానీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రం గెలుపొందారు. పుంగనూరు నుంచి ఆయన మరోసారి విజయం సాధించారు. అయితే పుంగనూరులో పెద్దిరెడ్డికి బలమైన కేడర్ ఉండడంవల్ల ఇంత గాలిలోనూ ఆయన గెలిచి నిలిచారు. తన సహచర మంత్రులందరూ ఓటమి ఎదుర్కొన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి గెలుపుకు ఏ మాత్రము చెక్కుచెదరలేదు. ఆయన విజయాన్ని సాధించారు. మరోపక్క మాకు నువ్వే ముఖ్యం నీ అడుగుల్లో అడిగే వెయ్యడం ముఖ్యం ఎంతవరకైనా మీ వెంటే నాయకుడా అంటూ పెద్దిరెడ్డి అభిమానులు ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని కొనియాడారు. ఈ తరుణంలో వైసిపి పరువు కాపాడిన పెద్దిరెడ్డి రాష్ట్రంలో వైసిపి కంచుకోట బద్దలైన జిల్లాలకు జిల్లాలే కూటమి క్లీన్ సిప్ చేసిన ఒక్క పెద్దిరెడ్డి కుటుంబంలో రెండు జిల్లాలలో క్లీన్ స్విఫ్ట్ బాధ తప్పింది. చిత్తూరు జిల్లా పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,అలాగే రాజంపేట ఎంపీగా యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలు గెలుపొందడం విశేషం

భారతావనిలో ప్లాస్టిక్ గుడిసెలలో గిరిజనుల బ్రతుకులా.!

ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్

విశాలాంధ్ర-మదనపల్లి:మండలం సిటిఎం గ్రామపంచాయతీ చెంచులక్ష్మి గిరిజన కాలనీలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ లు గిరిజన కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 76 సంవత్సరాల సుదీర్ఘ భారతావనిలో గిరిజనులు ఇంకా ప్లాస్టిక్ గుడిసెల కింద జీవనం సాగించేటువంటి దౌర్భాగ్య పరిస్థితి నెలకొల్పిందా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ గిరిజన కాలనీలలో సరైన మౌలిక సౌకర్యాలు లేక విద్యుత్ స్తంభాలు లేక డ్రైనేజ్ సౌకర్యాలు లేక చనిపోతే పూడ్చుకోవడానికి సెంటు స్థలం లేక స్మశాన వాటికలు లేక... కేవలం దినసరి కూలీలుగా ఆకలి కేకలతో కొట్టు మిట్టాడుతున్నారంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల పైన చూపుతున్న శ్రద్ధ ఏ విధంగా ఉన్నదో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు గిరిజన కాలనీని సందర్శించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాకానిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గిరిజనులకు దక్కకుండా నిధులను పక్కదారి మళ్లించి గిరిజనుల కడుపు కొట్టడం దౌర్భాగ్యం అని తెలిపారు. భూమిలేని నిరుపేదలకు అసైన్మెంట్ ద్వారా కట్టాలి ఇవ్వాలని పక్కా గృహాలు నిర్మించాలని విద్యుత్ సౌకర్యం కల్పించి గిరిజన బ్రతుకులలో వెలుగు నింపాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ వారు కాలనిని సందర్శించాలని.. వారికి సబ్సిడీ రుణాలు అందించి వారి జీవన విధానంలో ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కావలసిన వనరులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ నాయకులు కే సిద్దయ్య మునిగట్టయ్య అనసూయ భాగ్యమ్మ వెంకటమ్మ నీలమ్మ మురళి భూదేవి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

టిడిపి నేత పురం రామ్మూర్తి ఆధ్వర్యంలో సంబరాలు

విశాలాంధ్ర-పీలేరు:టిడిపి ముఖ్య నేత బీసీ రాష్ట్ర సాధికారత కార్యదర్శి పురం రామ్మూర్తి ఆధ్వర్యంలో పీలేరు పట్టణంలోని కోటపల్లి రోడ్డు బండ్లవంకలో ఉన్న చౌడేశ్వరి ఆలయం వద్ద టిడిపి నేత పురం రామ్మూర్తి, ఆయన అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. అలాగే పీలేరు ఎమ్మెల్యేగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గెలుపొందిన సందర్భంలో చౌడేశ్వరి ఆలయం వద్ద పురం రామ్మూర్తి నూట ఒక్క టెంకాయలు కోట్టి తన ముక్కును కూడా తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పురం రామ్మూర్తి మాట్లాడుతూ ప్రజాసేవ, సంక్షేమం, అభివృద్ధి,పీలేరు నియోజకవర్గం అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారునికి అందజేయడం తమ అబిఅభిమతమని పురం రామ్మూర్తి పేర్కొన్నారు. అదేవిధంగా తమ నేత పీలేరు ఎమ్మెల్యే నల్లరి కిషోర్ కుమార్ రెడ్డికి మంత్రి పదవి రావాలని చౌడేశ్వరి ఆలయం వద్ద పురం రామ్మూర్తి మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో పురం రామమూర్తి,కాదర్,సురేష్, బావాజీ, మల్లిఖార్జున, ఆంజనేయులు, అశోక్, మహేష్, బాలాజీ, శేఖర్, షఫీ, వెంకటరమణ నాయక్,హరి, రెడ్డి, నరేంద్ర, అమాన్ ఉల్లా, బాబీ, నాగేంద్ర, రిజ్వాన్, బాబ్జీ, శివ, రెడ్డి హరీష్, రమేష్, గిరి, పురం రెడ్డెమ్మ, స్వర్ణ, అమరావతి, రాధ, చందన, ప్యారీ, కళావతి, రెడ్డి రాణి, రాధ తదితుర్లు పాల్గొన్నారు.

బిసిజి టీకా వేసుకుందాం.. టిబిని అంతం చేద్దాం

విశాలాంధ్ర- పీలేరు : వ్యాధుల నిర్మూలనలో ప్రజల సహకారం తోడైతే సక్సెస్ సాధ్యమని ,అందుకు సంపూర్ణ అవగాహన మరింత అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రత్యేక పరిశీలకులు డాక్టర్:డానీ ఫ్రాంక్లిన్ అన్నారు.ప్రభుత్వ వైద్య ఆరోగ్య విభాగం క్షయ వ్యాధి నిర్మూలన నిమిత్తం, ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వయోజనుల (పెద్దలు)ఇచ్చే బిసిజి టీకా క్షేత్ర స్థాయిలో ,టీకా పంపిణీ,వాటి పనితీరు, పరిశీలన నిమిత్తం నేడు పి.హెచ్.సి తలుపుల పరిధిలోని మేల్లచెరువు, మరియు పీలేరు పట్టణ బండ్లవంక సచివాలయములో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ సెషన్ ను డాక్టర్ వారి బృందం తో కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా టీకా ,వాటి పని తీరు మీద, ప్రజలకు గల అవగాహన, ప్రజల స్పందన, సిబ్బంది లబ్ధిదారుల టీకా ఇచ్చే సాంకేతిక పరిజ్ఞానం, పరిశీలించి,విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బందికి అవసరమగు సూచన సలహాలు ఇచ్చి ,ఎవరికి బిసిజి టీకా ఇవ్వొచ్చు,ఎవ్వరికీ ఇవ్వరాదు,తెలిపి,ఇంటింటి సర్వేలో గుర్తించిన ప్రతి లబ్ధిదారులు బిసిజి టీకాలు సద్వినిగం (వేసుకొని) చేసుకొని ఫలితంగా టిబి రహిత భారతావని నిర్మించగరని డాక్టర్ డానీ ఫ్రాక్లిన్ ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డాక్టర్ రమే ష్ రెడ్డి,డాక్టర్ చంద్రశేఖర్, పీలేరు టిబి యూనిట్ అధికారులు, క్షేత్ర స్థాయి పి హెచ్ సి.పర్యవేక్షకులు, ఏయన్ యం లు, సి హెచ్ ఓ, ఆశా కార్యకర్తలు,పాల్గొనసున్నారు.

బిఎస్ఐ రాష్ట్ర కార్యదర్శిగా పి.టి.యం. శివప్రసాద్

- బోధిసిరి అవార్డుతో సత్కరించిన బిఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు

విశాలాంధ్ర-మదనపల్లి : బౌద్ధ ధర్మ వ్యాప్తికి గత పదిహేను ఏళ్లుగా క్రియాశీలకంగా పని చేస్తున్న ఉపాసక పి.టి.యం. శివప్రసాద్ను బోధిసిరి అవార్డుతో ఘనంగా సత్కరించి, ది బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా (బిఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నియ మిస్తూ, ఆసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఉపాసక హరిబాబు నియామక పత్రం అందజేశారు. ది బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా (బిఎస్ఐ) ను 1955లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఏర్పాటు చేశారు. భారతదేశంలో బౌద్ధం పునరుద్దరణ కోసం బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా ఎంతో క్రియాశీలకంగా పనిచేస్తోంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ స్వయంగా స్థాపించిన బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా సంస్థలో తనకు రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యత అప్పగిం చడం తన సుకృతంగా భావిస్తున్నట్లు శివప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తి స్తానని చెప్పారు. తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన బిఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఉపాసక వై. హరిబాబుకు శివప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. శివప్రసాద్ ను బిఎస్ఐ రాష్ట్ర కార్యదర్శిగా నియ మించడంపై ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, రిటైర్డ్ డిప్యూటీ జైలర్ బురుజు లక్ష్మీనారాయణ, అన్నమయ్య జిల్లా బిఎస్ఐ అధ్యక్షుడు కె.వి. రమణ, బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, వీసీకే పార్టీ జిల్లా ఇంచార్జి పాలకుంట శ్రీనివాసులు, బుద్ధ అంబేడ్కర్ సమాజ్ ట్రస్ట్ సభ్యులు నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, సొన్నికంటి రెడ్డెప్ప తదితరులు హర్షం ప్రకటించారు.

పెద్దిరెడ్డి నువ్వు బ్రతికి వేస్ట్

ఘాటు వ్యాఖ్యలు చేసిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు

విశాలాంధ్ర-మదనపల్లి :పెద్దిరెడ్డి నువ్వు బ్రతికి వేస్ట్... సెంకడ్ సిఎం అని చెప్పే నీకు వచ్చింది 6 వేల ఓట్లు, మీ బ్రతుకులు వెస్ట్. పెద్దిరెడ్డి మీకు దేవుడు ఉరి శిక్ష వేసే రోజు దగ్గరలో వుంది.పెద్దిరెడ్డి పైన ఓ రేంజ్‌లో ఫైర్ అయిన తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు.మదనపల్లె నియోజకవర్గంలో నాయకులు చేసిన చేయక పోయిన కార్యకర్తల పట్టుదల దీక్షతో షాజహాన్ బాషను గెలిపించండం జరిగింది, వారందరికి కృతజ్ఞతలు.రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన తీర్పు మాపైన భాద్యతలు పెంచింది.ఇచ్చిన ప్రతి హామి చేర్చడమే లక్ష్యం... మదనపల్లె జిల్లా హామి నిలబెట్టుకుని మదనపల్లె జిల్లా త్వరలో ఏర్పాటు అవుతుంది మదనపల్లి ప్రజలకు రుణపడి ఉంటామని జిల్లా కేంద్రంగా మదనపల్లి ప్రకటించే విధంగా చర్యలు చేపడతామని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ యాదగిరి దొరస్వామి నాయుడు రాటుకొండ మధుబాబు సర్పంచ్ ప్రభాకర్ మోడల్ సిద్ధప్ప అరుణ్ శివ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు సందర్భంగా తెలిపారు.

వైకాపాను దెబ్బతీసిన ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓట్లు

- పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో తెదేపాకు 9,641 మెజారిటీ

విశాలాంధ్ర - కొండాపురం : ఉద్యోగులు ఉపాధ్యాయులు ఐదేళ్ల వైకాపా పాలనపై తమ తిరుగుబాటును ఓటు రూపంలో వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఉద్యోగులకు నెలనెలా జీతాలను సకాలంలో ఇవ్వడంలో అలసత్వం చూపారు. ప్రభుత్వం నుంచి రావలసిన డిఎ, సరెండర్ లీవ్, పిఆర్సి తదితర బకాయిలు రూ. వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. ఇందు కొరకు పలుమార్లు ఉద్యమాలు చేసినా సంఘాల నాయకులను బెదిరించి ఉద్యమాలను అణిచివేశారు. వైకాపా పాలనపై ఉన్న కసిని ఉద్యోగులు ఓటు రూపంలో తీర్చుకొన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో 24,243 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్ కాగా టిడిపికి 16,792 ఓట్లు, వైసీపీకి 7,151 ఓట్లు లభించాయి. అంటే తెదేపాకు 69.3 శాతం ఓట్లు లభించాయి. వైకాపాకు 29.5 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. మొత్తం మీద పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో తెదేపాకు 9,641 ఓట్లు ఆధిక్యం లభించింది.

టిడిపి ఆధిక్యతను జీర్ణించుకోలేక దాడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు రూరల్ 34వ డివిజన్లో టిడిపిఆధిక్యతను జీర్ణించుకోలేకదాడిజరిగినట్లు టిడిపి కార్యకర్తలుఆరోపిస్తున్నారు. ఈడివిజన్లో టిడిపికి ఆధిక్యత రావడంతో పాటు, డివిజన్‌లో స్థానికంగా వాలంటీర్లు వైసిపికి అనుకూలంగా వ్యవహరించారు. దీనిపై వివాదం తలెత్తింది. టిడిపి డివిజన్ ఇంచార్జ్ మస్తాన్ వైసిపి డివిజన్ ఇంచార్జ్ రియాజ్ మధ్య జరిగిన వివాదంలో ఇద్దరు టీడీపీ కార్యకర్తలు కత్తిపోట్లకు గురికావడంతో ఈ ప్రాంతంలో సంచలనంగా మారింది. ఎన్నికల అనంతరం ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ వివాదం సంగతి తెలియగానేవారు 34వడివిజన్వద్దకు పోలీసులు చేరుకొని వైసిపి కార్పొరేటర్ భర్త వైసిపి నేత రియాజ్ ను అదుపులోకితీసుకొని పోలీస్ స్టేషన్ ను తరలించారు.

గ్రంధాలయాలు జ్ఞాన బండాలు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో జరిగే వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులకు ముగింపు వేడుకలు జరిగాయి. 20 రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా తరగతులకు రోజుకు 40 మంది విద్యార్థులకు తగ్గకుండా గ్రంధాలయ సేవలను ఉపయోగించు కున్నారు. చదువుతో పాటు విద్యార్థులకు ఆటలు కూడా ఎంతో అవసరమని పిల్లలు ఈ వేసవి శిక్షణా తరగతుల్లో ప్రతిరోజూ గ్రంధాలయంలో జరిగిన వివిధ రకాల ఆటల ద్వారా పిల్లల కోరిక తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజూ జరిగిన పోటీలలో గెలుపొందిన విజేతలకు సుమారు 300 బహుమతులు సుచరిత అందించారు. ఈ కార్య క్రమం విజయవంతం కావడానికి ఇన్ని రోజులు సహకరించిన దాతలకు, ప్రతిరోజూ ఎక్కువ మంది పిల్లలను గ్రంధాలయానికి పంపిన వారి,వారి తల్లిదండ్రులకు గ్రంధపాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ ఘాతంలో షిఫ్ట్ ఆపరేటర్‌కు గాయాలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు పంచాయతీ లో అలగాయపాలెం సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న శరణ్య అనే ఉద్యోగి అధికారుల ఒత్తిడితో విద్యుత్ స్థంభం పై పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ కొట్టడంతో హుటాహుటిన ఒంగోలు లోని కిమ్స్ కి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అయితే షిఫ్ట్ ఆపరేటర్‌గా షబ్ స్ట్రేషన్‌లో విధులు నిర్వహించవలిసిన ఉద్యోగి చేత బలవంతంగా బయట ప్రైవేట్ పనులకు ఉపయోగించుకున్న విద్యుత్ అధికారులు కనీసం స్పందించలేదు కనీసం మానవతా దృక్పథంతో కూడా ఎలా ఉంది అని అడిగిన సందర్భం లేకపోవడంతో ఉన్నత అధికారుల తీరుపై బంధువులు మండి పడుతున్నారు. ఈ విషయమై ఉలవపాడు ఏఈ స్పందిస్తూ ఈ విషయం పై విచారణ జరిపి కారకుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉదయగిరిలో కాకర్లకు 50.54 శాతం ఓట్లు

విశాలాంధ్ర - కొండాపురం : అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీ 45.6 శాతం ఓట్లతో135 స్థానాలను గెలుచుకుంది. ఉదయగిరి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన కాకర్ల సురేష్ 50.54 శాతం ఓట్లను గెలుచుకోవడం విశేషం. ఉదయగిరి అసెంబ్లీ స్థానానికి పోస్టల్ ఓట్లతో కలిపి మొత్తం 2,00,892 లెక్క తేల్చారు. అందులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ కు 99,727 ఈవీఎం ఓట్లు, 1810 పోస్టల్ ఓట్లు కలిపి 50.54 శాతంతో 1,01,537 ఓట్లు లభించాయి. దీంతో తెదేపా అభ్యర్థి సురేష్ 9,621 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పోటీలో నిలిచిన మిగిలిన 13 మంది అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు.

ఎస్ఈఐఎల్ ఎనర్జీలో పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-ముత్తుకూరు : 2015 నుండి 11 లక్షలకు పైగా మొక్కలు నాటి రికార్డు సృష్టించిన సంస్థసెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు అని ప్రాజెక్టు యాజమాన్యం తెలిపింది. జూన్ 6 ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా, భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (ఐపిపి) ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ (సెయిల్) ఈరోజు మండలంలోని ముసునూరు వారి పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రాంతీయ అధికారి సిహెచ్ రాజశేఖర్, ఎస్ఈ ఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఓ అండ్ ఎం (ఆపరేషన్స్ అండ్ మెయిం టెనెన్స్) హెడ్ సునీల్ కుమార్ గుప్తా హాజరయ్యారు. కంపెనీ హెచ్ఓడీలు, ఉద్యోగులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని పెద్దఎత్తున మొక్కలు నాటారు. ఉత్తమ ప్రమాణాలను అనుసరించడం ద్వారా, వివిధ పర్యావరణ అనుకూల కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతంలో అతి తక్కువ కార్బన్ ఉద్గారాలతో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆదర్శంగా నిలుస్తోందని ఏపిపిసిబి ప్రాంతీయ అధికారి సిహెచ్. రాజశేఖర్ ప్రశంసించారు. కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ...

ఈ కార్యక్రమం నిర్వహించడంలో బృందం చేసిన కృషిని అభినందించారు. "మేము పర్యావరణ స్థిరత్వానికి కట్టుబడి ఉన్నాము. సామూహిక మొక్కల పెంపకం ద్వారా డీకార్బనైజేషన్ కార్యకలాపాలతో సహా వివిధ సిఎస్ఆర్ కార్య క్రమాలను అమలు చేయ డం ద్వారా స్థిరమైన భవి ష్యత్తు కోసం ప్రకృతి, సమాజానికి మద్దతునిస్తా మని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో పర్యావరణ సుస్థిరత మరియు జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి, ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తన కార్యకలాపాల ప్రాంతాలలో, చుట్టుపక్కల గ్రీన్‌బెల్ట్‌లను అభివృద్ధి చేసింది. కంపెనీ 2015 నుండి 11 లక్షలకు పైగా మొక్కలను నాటింది. వృక్షజాలం, జంతుజాలానికి అను కూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించేందుకు కృషి చేస్తుంది. ఫలితంగా వలస వచ్చిన వాటితో సహా 20 కంటే ఎక్కువ విభిన్నమైన పక్షి జాతులు సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ జనరేషన్ కాంప్లెక్స్‌లోని బూడిద-చెరువులు , నీటి వనరులను క్రమం తప్పకుండా సందర్శిస్తామన్నారు.

వినాయక స్వామి ఆలయంలో టిడిపి నేతలు పూజలు

విశాలాంధ్ర- మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల మనుబోలు గ్రామంలోని నేతలు గురువారం దేవాలయాల్లో పూజలు నిర్వహించి గ్రామస్తులకు లడ్డు ప్రసాదాలు పంపిణీ చేశారు. అర్చకులు శ్రీనివాసులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి క్షేమం కోరుతూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో తమ మొక్కులు తీర్చుకొని కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ లడ్డు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు చెల్లగిరి ప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సాని వెంకట రమణయ్య, మాజీ ఉపసర్పంచ్ దండు చంద్రశేఖర్ రెడ్డి, రావుల అంకయ్య గౌడ్,టిడిపి నాయకులు పచ్చిపాల శేఖర్ రెడ్డి, మోపూరు ధనుంజయ రెడ్డి, కోసూరు ప్రసాద్ గౌడ్, బిసి కాలనీలోని టిడిపి యువత తదితరులు పాల్గొన్నారు.

రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొత్త కోర్సులు

ప్రిన్స్‌పాల్ హనుమంతయ్య వెల్లడి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని ప్రభుత్వ డిగ్రి కళాశాలలో కోత్త కోర్సులు ప్రారంబించుచున్నారని ప్రిన్స్ పాల్ డాక్టర్ వేసిపోగుల హనుమంత య్య తెలియజెప్పారు. ఈ సందర్భంగా అయన తెలియజెస్తూ 198 4 సంవత్సరంలో డిగ్రి కళాశాల ప్రారంభించి 40 సంవత్సరాలు చరిత్ర కలగిన ప్రతిష్టాత్మక కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 18 వతేదిన నోటి ఫికేషన్ విడుదల కానున్నదని, 40 సంవత్సరాలుగా బిఎ,బికాం, కోర్సులతో విద్యా అందించారన్నారు. తాజాగా జి.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్, బి. యస్సీ కంప్యూటర్ సైన్స్ వంటి రెండు జాజ్ ఓరియంటెడ్ కోర్సుల ప్రారంభానికి కళాశాలకమిషనరేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.2024 - 25 విద్యాసంవత్సరం నుండి కళాశాలలో బి.ఏ హానర్స్ హిస్టరి - ఎకనా మిక్స్ (మైనర్). బి.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ - ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ (మైనర్),బి.యస్సీ కంప్యూ టర్ సైన్స్ - మాథెమాటిక్స్ (మైనరీ) కోర్సులు ప్రారంభమౌతాయి. కళాశా లలో అత్యధిక విద్యార్హతలు, అనుభవం కలిగిన అధ్యాపక బృందం, ఫిజికల్ ఎడుకేషన్ విభాగంతో పాటు, ఎన్‌యస్ఎస్, సాహిత్య కల్చరల్ కార్యక్రమాలు, గ్రంథాల యం, డిజిటల్ క్లాస్ రూమ్, కంప్యూటర్ లాబ్, -ఆర్ ఓ వాటర్ ప్లాంట్, ఉచిత మధ్యాహ్న భోజన వసతి ఉండం అదనపు ఆకర్షణ. సిసి కెమరాల పర్యవేక్షణతో విద్యార్థులకు సంపూర్ణ రక్షణ వుంటుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. 40 సంవత్సరాల చరిత్ర కలిగిన కళాశాలలో చదవడం విద్యార్థులకు లభించే అరుదైన అవకాశం. ఈ నెల 18న నోటిఫికేషన్ విడదీలౌతుందని తెలియజెసారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కళాశాలలో చేయబడును. రిజిస్ట్రేషన్ ఫీజులు విద్యార్థుల పట్ల ఔదార్యంతో మేము చెల్లిస్తామని తెలియజేసారు.

ముగిసిన గ్రంధాలయ వేసవి శిక్షణా శిబిరాలు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు గ్రంధాలయంలో ఘనంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు గురువారం ముగిసింది. విద్యార్థులకు సంఘ సంస్కర్తల గూర్చి మేధావుల గూర్చి దేశ భక్తులైనటువంటి నేతాజీ సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ చత్రపతి శివాజీ మొదలగు దేశభక్తులు వారి గూర్చి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు చిత్ర లేఖనం ఆటల పోటీలు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని జే ధనమ్మ, జీవన జాగృతి మిత్రమండలి అధ్యక్షులు డి సురేష్ కావలి, నెహ్రు యువకంద్ర అధ్యక్షులు ఎన్.శివకుమార్, గోవింద్ పరశురాం గ్రంథాలయ సహాయ కుడు కే వెంకటేశ్వర్లు విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

నూతన శాసనసభ్యులను కలిసిన ఎన్జీవో సంఘ నేతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎన్నికలలో విజయం సాధించి రాష్ట్రముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టబోతున్న నారాచంద్రబాబు నాయుడుక ి ముందుగా హృదయ పూర్వకశుభాకాంక్షలు తెలియచేస్తున్నాం. అదేవిధంగా నెల్లూరు జిల్లాలో విజయం సాధించిన నెల్లూరు నగర శాసన సభ్యులు పొంగూరు నారాయణ ని,సర్వేపల్లి శాసన సభ్యులుసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఆత్మకూరు శాసన సభ్యులు పెద్దలు ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలశారు. శుభాకాంక్షలు తెలియ చేశారు. ఏపీ యెన్‌జీజీఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు,ఏ పీ యెన్‌జీ జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఏపీయెన్‌జీజీఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా కార్యదర్శి వెంకటస్వామి,అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణా,జిల్లా కార్యవర్గ సభ్యులు కరుణమ్మ, మధు,శ్రీధర్,కృష్ణకుమార్,గిరిధర్, పెంచలయ్య,మహిళా జిల్లా చైర్ పర్సన్ చిన్నమ్మ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణ లత,నెల్లూరు నగర అధ్యక్షులు రామకృష్ణ,కార్యవర్గసభ్యులు సురేష్,జనార్ధన్ రావు,చెంచయ్య,పొదలకూరు తాలుక అద్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు,చిరంజీవి,రాపూరు అధ్యక్షులు మల్లిఖార్జున,ఆత్మకూరు కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరి నాగేశ్వరరావుని కలసిన భాజపా శ్రేణులు.

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను కలసి పుష్పగుచ్చం, దుస్సాలువ తో సత్కరించి, శాసనసభ మొదటి సమావేశం లోనే కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో చేర్చాలనీ, నియోజకవర్గం లో మాదక ద్రవ్య వినియోగంతో పాటు బెట్టింగ్ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లోనియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు, ఉపాధ్యక్షులు అమలనాధుని మాల్యాద్రి నాయుడు, బొర్రా కోటేశ్వరరావు జిల్లా ఎస్సి, ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులు జి మోజస్ జగన్నాథం వైకుంతం ఓ బి సి మోర్చా పట్టణ అధ్యక్షులు మాటూరి రమేష్ నాయుడు కార్యదర్శి గొడ్డటి బాల రాఘవులు కోశాధికారి చిన్ని పాండురంగయ్య సోషల్ మీడియా ప్రతినిధి తుమ్మపూడి శివ మహేశ్వర రావు సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య పాలూరు మాలకొండ రెడ్డి నవులూరు రాజేష్ డాల్లా సుబ్రహ్మణ్యం వేముల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే షాజహాన్ బాష

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి నందు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా వ్యాఖ్యానించారు. గురువారం ఉదయం ఆయన సర్వజన బోధన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసర విభాగం నుంచి వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రతి రోగిని ఆత్మీయంగా పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయి.. ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా.. ఎవరైనా మిమ్మల్ని డబ్బులు అడుగుతున్నారా.. లాంటి సమాచారాన్ని నేరుగా రోగుల తోనే ఆరా తీశారు. అనంతరం వార్డుల లోని మరుగుదొడ్లను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చాలా అధ్వానంగా ఉన్నాయని, చాలా దుర్వాసన వెదజల్లుతోందని, సానిటరీ విభాగం చాలా ఘోరంగా పనిచేస్తుందని మండిపడ్డారు. వెంటనే సానిటరీ కాంట్రాక్టర్ కు నోటీసులు పంపాలని మెడికల్ సూపరిన్ టెండెంట్ ఎమ్మెస్ రాజును ఆదేశించారు. అనంతరం వార్డుల్లో ఉన్న రోగులను పలకరిస్తూ ఏ వ్యాధితో ఇక్కడికి వచ్చారు. ఎలాంటి చికిత్స అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. చికిత్సల కోసం వచ్చే పేదలకు అన్ని వైద్య పరీక్షలు ఇక్కడే చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ వైద్య పరీక్షలు బయట చేయిస్తే వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద అన్ని బిల్లులు మంజూరు చేసి వారిపై ఎలాంటి భారం పడకుండా చూడాలని సూపరిన్ టెండెంట్ కు సూచించారు. అనంతరం హాస్పిటల్ పైన మెడికల్ కాలేజ్ నిమిత్తం ఇటీవల నూతనంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణం చాలా నాసిరకంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. ఇంత నాసిరకంగా నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు ఎలా చూస్తూ ఉండిపోయారని ప్రశ్నించారు. పనులు ఇంకా బాగా చేయాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రికి రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుందని ఎంతో మంది పేదలు ఇక్కడికి వస్తున్నందున వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వం ముందు ఉంటుందని తెలిపారు. తాను ఆకస్మిక తనిఖీ చేసినప్పుడు వైద్యులు వైద్య సిబ్బంది తమ విధుల్లో ఉన్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తామన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మెడికల్ సూపరిన్ టెండెట్ డాక్టర్ ఎమ్మెస్ రాజు, ఆర్ఎంఓ ప్రసాద్ రాజు, నర్సింగ్ సూపర్నెంట్ లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఎన్డీయే కూటమి విజయంపై ఆనందోత్సవాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్డీఏకి 164 సీట్లు ఇవ్వడం సంతోషంగా ఉందని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్ల అన్నారు. గురువారం కడప నగరంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అరిఫుల్లా మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అవుతుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు కట్టించిన అన్న క్యాంటీన్లు, హజ్ హౌస్ ను సర్వనాశనం చేశారన్నారు. ఇసుక అక్రమ రవాణా చేయడంతో భవన నిర్మాణ కార్మికులు ఎంతో మంది ఇబ్బందులు పడ్డారన్నారు. దేశంలోనే డిజిటల్ లావాదేవీలు చేస్తుంటే, ఆంధ్రరాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మద్యంకు నగదు తీసుకుని వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. నకిలీ మద్యంతో ఎన్నో వేల ప్రాణాలు కోల్పోయారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకుని వచ్చి అమలు చేశారన్నారు. అందుకోస మే రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలు ఏకథాటిగా ఏకైక తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నో అరాచకాలు చేశారని అందుకోసమే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

రక్త గ్రూప్ నిర్ధారణ కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపును తెలుసుకుంటే చికిత్స సమయంలో సులభమవుతుంది అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్పెషల్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి అన్నారు. జె.బి.వి.ఎస్. ది ప్రిజర్వర్ సేవ సమితి ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ నగర్ లో ప్రాజెక్ట్ ఔషధ సమర్పణ లో భాగంగా రక్త గ్రూప్ నిర్ధారణ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీరైన అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూప్ ను తెలుసుకోవాలని అల తెలిసినట్లు అయితే తమ గుర్తింపు కార్డు మీద మరియు సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సప్,ట్విట్టర్ ప్రొఫైల్ లో తమ రక్త గ్రూప్ ను నమోదు చేసుకున్నట్లయితే అస్వస్థలో పరిస్థితులలో సహాయంగా ఉంటుంది అనారు. ఈ రక్త నిర్ధారణ కార్యక్రమంలో సహకారాన్ని అందించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి సంస్థ సభ్యులు యుగంధర్, సుజిత కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్యినా రాహుల్, సాయి హర్ష, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తే చర్యలు

ఏఓ శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సాగుకు అవసరమైన విత్తన విక్రయం లో దుకాణదారులు కర్షకులను మోసగిస్తే చట్టపర కరిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధి కారి శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన మండలం లోని దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తన కొనుగోలు సమయంలో రైతులకు బిల్లులు తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. విత్తన నియంత్రణ చట్టం 1983 ప్రకారం లావాదేవీలు కొనసాగించాలని సూచించా రు. నాణ్యమైన విత్తనాలను నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్ర యించాలని ఆదేశించారు. అనంతరం ఆయన దుకాణాల్లోని నిల్వ, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి స్టాకు, ధరల వివరాలు బోర్డుపై ప్రతి రోజూ నమోదు చేసి ఉంచాలని సూచించారు.

ఆగిన స్టాఫ్ నర్సుల కౌన్సిలింగ్

విశాలాంధ్ర వార్తకు ఎఫెక్ట్

విశాలాంధ్ర -కడప : ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే నిబంధనలను పక్కనపెట్టి స్టాఫ్ నర్స్ లు కౌన్సిలింగ్ చేపట్టాలని కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నిర్వహించ తలపెట్టిన కౌన్సిలింగ్ రద్దు చేశారు. కౌన్సిలింగ్ నిర్వహించే క్రమంలో అమల్లో ఉన్న ఎన్నికల కోడ్ ను పట్టించుకోకపోవడంపై" కోడ్ అమల్లో ఉన్నా కౌన్సిలింగ్" అనే శీర్షికన విశాలాంధ్రలో వార్త రావడంతో ఈ వార్త ను అధికారులు పరిశీలించ డం జరిగింది. ఈ నేప థ్యంలోనే నర్సిం గ్ పోస్టు ల కౌన్సిలింగ్ ను అప్పటికప్పుడు వాయిదా వేయ డం జరి గింది . అయితే గురువా రం కౌన్సిల్ జరిగేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవ డంతో స్టాఫ్ నర్స్ లు పెద్ద ఎత్తున కౌన్సిలింగ్ హాజరు హాజరై వ్యయం ప్రయాసలకు ఓర్చాల్సి వచ్చింది . అధి కారులు నిబంధనలు పక్కన పెట్టి కౌన్సిలింగ్ తలపెట్టడం వీరందరికీ కూడా ఇబ్బందిగా మారింది.

కోడ్ ఉన్నా కౌన్సిలింగ్

బద్వేలులో మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం

- నీటి కోసం అలమటిస్తున్న పట్టణ ప్రజలు

- తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు: సీపీఐ

విశాలాంధ్ర -బద్వేలు : మున్సిపల్ కమిషనర్ వచ్చాను దోచుకొని వెళ్తాం అనే పద్ధతిలో నకిలీ పట్టాలకు ఎన్వోసీలు ఇచ్చి డోర్ నెంబర్ లు ఇచ్చే పనిలో బిజీగా ఉన్నారు లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటూ బద్వేల్ పట్టణ ప్రజల బాగోగులు మరిచా రని బద్వేల్ పట్టణంలో వారం రోజులైనా నీళ్లు రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న వైఖరి చూస్తే అందుకు నిదర్శనంగా కనబడుతుం దని. నిర్లక్ష్య ధోరణి మరియు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే బద్వేల్ పట్టణంలో పెద్ద ఎత్తున నీటి కొరతతో ప్రజలు కొట్టుమిట్టాడే దయనీయ పరిస్థితి నెలకొన్నదని. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పేద్దులపల్లి బాలు ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ ఏమాత్రం బద్వేల్ పట్టణ ప్రజల బాగోగులు పట్టించుకోవడంలేదని కనీసం మంచినీరు కూడా అందించలేని దయనీయమైన పరిస్థితుల్లో బద్వేల్ మున్సిపాలిటీ ఉన్నదని పేదలునివసించే కాలనీలకు వారం పది రోజులైనా నీరు అందకపోవడం పెద్దలు నివాసం ఉన్నా చోట రోజు మార్చి రోజు నీళ్లు అందించడం మున్సిపల్ కమిషనర్ ఆ గొప్పతనం దక్కుతుం దని పేదల పట్ల నిర్ల క్ష్యం చూపుతున్న మున్సి పల్ కమిషనర్ వెంటనే సస్పెండ్ చేయాలని అతను చేసిన అవినీతి పైన ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని రెవెన్యూ వాళ్ళు చేయా ల్సిన పని మున్సిపల్ కమిషనర్ నకిలీ పట్టాలకు ఎన్వోసీలు ఇచ్చి సొమ్ము చేసు కుంటున్నారని వారన్నారు. కమిషనర్ వైఖరి మార్చుకొని పేదలను పెద్దలను ఒకే పద్ధతిలో మున్సిపాలిటీలో ఉన్న 35 వార్డులలో నీటి కొరత లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాదు కూడదని పెద్దలకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయం అన్న చందంగా వ్యవహరిస్తామంటే ఊరుకునేది లేదని ఇప్పటికైనా కమిషనర్ తగు చర్యలు తీసుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగా వెంకటరమణ హెచ్చరించారు. గురువారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయం జేవీ భవనం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ పట్టణ నాయకులు బ్రహ్మయ్య. చంద్ర.నాగసుబ్బయ్య. రమణయ్య. మోహన్ రెడ్డి. రామసుబ్బారెడ్డి. ఓబులపతి. రాజ కుమార్.గౌరీ.నాగజ్యోతి. తదితరులు పాల్గొన్నారు..

అమీర్ బాబును కలిసిన మత గురువులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ విజయ దుందుభి మ్రోగించిన సందర్భంగా గురువారం నగరంలోని కో ఆరేటివ్ కాలనీ ఉన్న అమీర్ బాబు స్వగృహంలో ముస్లిం మత గురువులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని దయవల్ల తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అమీర్ బాబు ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు పదవి వస్తే ప్రజలకు మరింత సేవచేయగలరని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా టిడిపి నేత అమీర్ బాబు మాట్లాడుతూ కడప లో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందని చెప్పారు అంతే కాకుండా ఎన్నికల ప్రచారంలో కూడా రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ రావాలని చంద్ర బాబు ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతే కాకుండా తన అనుచరులతో కలిసి తమ పార్టీ కడప టిడిపి అభ్యర్థి మాధవి రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటి గడపకు వెళ్లి మాధవి రెడ్డి గెలుపు కోసం కృషి చేయడం జరిగిందని చెప్పారు టిడిపి అభ్యర్థిని గెలిపించిన ప్రజలకు ప్రతి నాయకులకు , కార్యకర్తలకు అమీర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.